# న్యూస్ ఇండియా

తెలుగు జాతీయ దినపత్రిక

www.newsindiatelugu.com

హైదరాబాద్ | సంపుటి : 4 సంచిక : 162 | 11-7-2025 శుక్రవారం | పేజీలు : 6 వెల : రూ. 3



## రిపోర్టర్లు కావలెను

ఐదేళ్లుగా తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న న్యూస్ ఇండియా తెలుగు దినపత్రికకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను. ఎలాంటి యాడ్స్ టార్గెట్ లేవు.

ఫోన్ నెం. 8125551235


## స్థానిక సంస్థల ఎన్నికల్లో..
# బీసీలకు 42% రిజర్వేషన్

- ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ
- మార్చి లోపల లక్ష ఉద్యోగాల భర్తీ
- రెండు ప్రైవేటు విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు






రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశం మరో శుభవార్తను ప్రకటించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్య, ఉద్యోగాలతో పాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడాది మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 'బీసీ డెడికేటెడ్ కమిషన్'ను నియమించింది. రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో కులగణన చేపట్టింది. అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని క్యాబినెట్ తీర్మానించింది. బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులకు మండలం, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు జిల్లా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం.. ఇలా యూనిట్‌గా పరిగణిస్తారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా పంచాయతీరాజ్ చట్టం-2018లో చేయాల్సిన సవరణలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సుమారు 4 గంటల పాటు మంత్రివర్గ సమావేశం జరిగింది.

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డికి
# మరోసారి సిట్ నోటీసులు..



ఏపీ లిక్కర్ కేసులో దూకుడు పెంచింది సిట్. ఈ కేసులో విచారణ ముమ్మరంగా జరుపుతున్న సిట్ వైసీపీ కీలక నేతల ప్రమేయంపై ఆరా తీస్తోంది. ఈ క్రమంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరోసారి నోటీసులు జారీ చేశారు సిట్ అధికారులు. ఇప్పటికే ఒకసారి విజయసాయిని విచారించిన సిట్.. మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని గతంలోనే తెలిపింది. ఈ మేరకు జులై 12న మరోసారి విచారణకు హాజరు కావాలంటూ

వివరాలు 2లో..

# ఆసుపత్రి నుంచి కేసీఆర్ డిశ్చార్జి



- సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో మరోసారి వైద్య పరీక్షలు చేయించుకున్న మాజీ సీఎం కేసీఆర్
- వారం రోజుల క్రితం రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన కేసీఆర్
- ఆసుపత్రి నుంచి డిశార్జి అయిన తర్వాత నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్న కేసీఆర్

వివరాలు 2లో..

## బీసీసీఐ నిధుల
# గోల్‌మాల్

- టెండర్లు లేకుండానే పనుల అప్పగింత.. రూ.2.32 కోట్ల పక్కదారి
- మాజీ మంత్రి సంతకం ఫోర్జరీతో శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌లోకి ప్రవేశం
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు అక్రమాలు బహిర్గతం



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో అక్రమాలపై తెలంగాణ సీఐడీ దర్యాప్తు క్రమంలో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన కృష్ణయాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేయడంతోపాటు బీసీసీఐ మంజూరు చేసిన రూ.2.32 కోట్ల నిధులను అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు పక్కదారి పట్టించినట్లు సీఐడీ ప్రాథమికంగా గుర్తించింది. ఈ క్రమంలో జగన్‌మోహన్‌రావుతోపాటు శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్‌యాదవ్, ఆయన భార్య, క్లబ్ అధ్యక్షురాలైన కవిత, హెచ్‌సీఏ కోశాధికారి సీజే శ్రీనివాసరావు, సీఈవో సునీల్ కాంటేను గురువారం అరెస్టు చేసి మల్కాజిగిరి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం వీరికి రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ, చర్లపల్లి జైళ్లకు తరలించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు దేవరాజ్ కోసం గాలిస్తున్నారు. ఎఫ్ఐఆర్, రిమాండ్ నివేదికలో పేర్కొన్న అంశాల ప్రకారం..

**హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డదారి**

హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు జగన్‌మోహన్‌రావు అడ్డదారిని ఎంచుకున్నారు. తొలుత గౌలిపురా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న

వివరాలు 2లో..

## చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి
### అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

- రుణమాఫీ కోసం రూ. 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర వ్యాప్తంగా 5,691 మంది కార్మికులకు లబ్ధి
- ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లను వేగవంతం చేయాలని తుమ్మల సూచన

వివరాలు 2లో..



## పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై..
## ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం



వివరాలు 2లో..

- పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను స్వీకరించిన మంత్రి నారా లోకేశ్
- విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతామని ప్రకటన
- అమ్మ పేరుతో మొక్క నాటాలన్న ప్రధాని మోదీ పిలుపునకు స్పందన
- కొత్తచెరువులో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో వెల్లడి
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని హామీ

## బెట్టింగ్ యాప్‌ల కేసులో
# రంగంలోకి ఈడీ

- 29 మంది సెలబ్రిటీలపై ఈసీఐఆర్.. హవాలా కోణంపై ఆరా
- నిందితుల జాబితాలో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్ మంచు లక్ష్మి, ప్రణీత తదితరులు




బెట్టింగ్ యాప్‌ల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ తరహా యాప్‌ల కోసం ప్రమోషన్ల వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రంగంలోకి దిగింది. 29 మంది సినీనటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేసింది. ఈ కేసులో నిందితుల జాబితాలో సినీనటులు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, ప్రణీత సుభాశ్, అనన్య నాగళ్లతోపాటు టీవీ యాంకర్ శ్రీముఖి, శ్యామల తదితరులున్నారు. నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365.. తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. త్వరలోనే నిందితులకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది.

## టీవీ రామారావుపై జనసేన
# పార్టీ సస్పెన్షన్ వేటు!

- సొసైటీ నియామకాల్లో అన్యాయం జరిగిందంటూ టీవీ రామారావు ఆధ్వర్యంలో ఆందోళన
- అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడంపై అధిష్ఠానం సీరియస్
- కూటమి స్ఫూర్తికి విఘాతం కల్గించేలా రామారావు చర్యలు ఉన్నాయన్న పార్టీ అధిష్ఠానం
- పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి బాధ్యతల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ

వివరాలు 2లో..



కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త టి.వి. రామారావుపై పార్టీ అధిష్ఠానం క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి ఆయనను తప్పించింది. ఈ మేరకు పార్టీ కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ హెడ్ వేములపాటి

## తెలంగాణ సంస్కృతి రక్షణకు కృషి



తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తున్నదని కాంగ్రెస్?ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆమె కాంగ్రెస్? రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి రమేశ్?తో కలిసి మూసాపేటలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా

వివరాలు 2లో..

# బీసీసీఐ నిధుల గోల్‌మాల్

- మొదటి పేజి తరువాయి
మాజీ మంత్రి కృష్ణయాదవ్‌తోపాటు ఇతరుల సంతకాలను ఫోర్జరీ చేశారు. కృష్ణయాదవ్‌కు తెలియకుండానే గౌలిపురా క్రికెట్ అసోసియేషన్ పేరును శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌గా మార్చారు. కొత్త క్లబ్‌కు అధ్యక్షురాలిగా కవితను, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్‌యాదవ్‌ను చూపారు. అనంతరం జగన్‌మోహన్‌రావు అందులో సభ్యుడిగా చేరి.. ఆ సభ్యత్వం ఆధారంగా 2023 అక్టోబరు 20న జరిగిన హెచ్‌సీఏ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏదైనా క్రికెట్ సొసైటీలో ఏడాదిపాటు కొనసాగాలనే నిబంధన ఉంది. కానీ, ఎన్నికకు కేవలం నెల రోజుల ముందే జగన్‌మోహన్‌రావు శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సభ్యత్వం పొందారు. మరోవైపు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(హెచ్‌ఏఐ) ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సమయంలోనే ఆయన హెచ్‌సీఏ ఎపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా చేరడం నిబంధనలకు విరుద్ధం.ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో 2024లో జరిగిన మ్యాచ్‌లకు సంబంధించి క్యాటరింగ్ పనుల కేటాయింపులో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని అనుసరించకుండా అధికార, నిధుల దుర్వినియోగానికి పాల్పడింది. తనకు అనుకూలమైన వారికే జగన్‌మోహన్‌రావు పనులు కేటాయించి లబ్ధి పొందారు.

బీసీసీఐ మంజూరు చేసిన నిధుల వినియోగంలో జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలోని హెచ్‌సీఏ పలు అక్రమాలకు పాల్పడింది. 2023-24, 2024-25లలో 17, 18వ ఐపీఎల్ ఎడిషన్‌లకు సంబంధించి స్టేడియంలో చేపట్టిన ప్లంబింగ్ సామగ్రి పనుల్లో జగన్‌మోహన్‌రావు రూ.21,70,742 నిధుల్ని దుర్వినియోగం చేశారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ చేపట్టిన ఆ పనుల్ని హెచ్‌సీఏ ఖాతాలో చూపారు.

ఐపీఎల్ 18 సీజన్ సమయంలో టెండర్లు లేకుండానే రూ.11,85,609లతో స్టేడియంలో ఏసీలను అమర్చినట్లు లెక్క చూపారు. ఇదే సీజన్‌లో రూ.6,85,418 ఎలక్ట్రికల్ సామగ్రి కొన్నట్లు చూపారు.

ఇదే సీజన్‌లో ప్రీమియం క్యాటరింగ్ సర్వీస్ కోసం శ్రీనివాస రిసార్ట్స్ ఏజెన్సీకి రూ.31,07,700 చెల్లించారు. ఈ టెండర్లలో తక్కువ కోట్ చేసి ఎల్1గా నిలిచిన గురూస్ క్యాటరర్స్‌ను కాదని ఎల్2కు కాంట్రాక్టు అప్పగించడం గమనార్హం.

2024-25లో బీసీసీఐ డొమెస్టిక్ సీజన్‌కు సంబంధించి రూ.1,03,74,118 వెచ్చించి 1340 క్రికెట్ బంతుల్ని కొన్నట్లు చూపారు. ఇదే సీజన్‌లో క్రీడాకారుల దుస్తుల కొనుగోలు కోసం టెండర్లు లేకుండానే రూ.56,84,605 కేటాయించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో..
# బీసీలకు 42% రిజర్వేషన్

- మొదటి పేజి తరువాయి
పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

"తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. కులగణన చేస్తామని మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ చెప్పింది. ఇచ్చిన మాట ప్రకారం.. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. గవర్నర్ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. ఢిల్లీకి వెళ్లిన ప్రతి సందర్భంలోనూ ఈ విషయంపై అనేక పర్యాయాలు సీఎం, బీసీ శాఖ మంత్రి, ఇతర మంత్రులు.. సంబంధిత కేంద్ర మంత్రులు, కేంద్ర అధికారులతో చర్చించారు. దానిపై కేంద్రం ఎన్నో కొర్రీలు వేసి, ఆలస్యం చేస్తోంది. ఈ రిజర్వేషన్ల అమలు విషయంలో.. భవిష్యత్‌లో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు.. ఈ క్యాబినెట్‌లో అడ్వకేట్ జనరల్‌ను కూడా పిలిచి మంత్రివర్గం చర్చించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు రిజర్వేషన్లు ఇచ్చేటప్పుడు.. పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించాల్సిన అంశం కూడా క్యాబినెట్‌లో చర్చించాం. ఆర్డినెన్సు ద్వారా ఆ చట్టాన్ని సవరించే విషయాన్ని క్యాబినెట్ ఆమోదించింది.

**కొత్తగా 22 వేల ఉద్యోగాలు**

ఈ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. మరో 17,084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. కొత్తగా 22,033 కొలువులకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం చర్చించింది. మార్చి లోపల లక్ష ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతి అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు.. విధినిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీకి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని మంత్రివర్గం ఆదేశించింది.

**అత్యాధునిక గోశాలల నిర్మాణం**

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను, కొత్తగా నిర్మించే గోశాలల డిజైన్లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించారు. రాష్ట్రంలో 306 గోశాలలున్నాయి. హైదరాబాద్‌లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించారు. పశువుల నిర్వహణకు స్థలం తక్కువగా ఉండడం, వాటిల్లో పశువులు ఎక్కువగా ఉండడం వంటి వాటిపై క్యాబినెట్ చర్చించింది. రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. వచ్చే క్యాబినెట్ సమావేశంలోపు కమిటీ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది.

**96 శాతం నిర్ణయాలు అమలు దశలో..**

ఇప్పటి వరకూ 18 క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాం. ఇది 19వ మంత్రివర్గ సమావేశం. గత 18 క్యాబినెట్ భేటీల్లో ప్రధానమైన 23 శాఖలపై 327 అంశాలు చర్చకు వచ్చాయి... 321 అంశాలను మంత్రివర్గం ఆమోదించింది. వీటిల్లో 96 శాతాన్ని అమలు దశకు తీసుకెళ్లాం. పేదవారి కోసం చేసిన ఈ నిర్ణయాలు వారికి చేరువయ్యాయా అనే కోణంలో ప్రతి అంశంపైనా క్యాబినెట్ క్షుణ్ణంగా చర్చించింది. ఈనెల 25న తిరిగి మంత్రివర్గం సమావేశం కానుంది. రెండు వారాలకొకసారి క్యాబినెట్ నిర్వహించాలని గతంలోనే నిర్వహించిన నేపథ్యంలో.. ప్రతి మూడు నెలలకోసారి.. ఆరు క్యాబినెట్‌లలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్ష నిర్వహిస్తాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం, క్యాబినెట్ దేశానికే ఆదర్శంగా ఉండాలనేది మా ఆలోచన.

రాష్ట్రంలో రెండు ప్రైవేటు విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అందులో ఒకటి అమిటీ, మరొకటి సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ విద్యాసంస్థ. అమిటీ యూనివర్సిటీలో తెలంగాణ విద్యార్థులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది. సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ యువతలో నైపుణ్య శిక్షణ పెంపొందించాలని సర్కార్ నిర్ణయించింది.

సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొత్తగా జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీలు ఏర్పడ్డాయి. వాటి పరిధిలోకి చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ ఏడాది 82 కోట్ల చేప పిల్లల్ని పెంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకోసం రూ.122 కోట్లను కేటాయించింది" అని మంత్రులు వివరించారు. ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాల్లో 52 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎప్పుడో పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**12కు చేరనున్న ప్రైవేటు వర్సిటీలు**

రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు మంత్రివర్గం ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో ప్రైవేటు వర్సిటీల సంఖ్య 12కు చేరనుంది. శంషాబాద్ విమానాశ్రయ సమీపంలోని మామిడిపల్లి గ్రామం వద్ద అమిటీ విశ్వవిద్యాలయం మూడేళ్ల క్రితమే ఏర్పాటు కావాల్సి ఉండగా.. స్థల సమస్య కారణంగా జాప్యమైంది. భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం, దేశ్‌ముఖ్ గ్రామంలో ఉన్న సెయింట్ మేరీ ఇంజినీరింగ్ కళాశాల.. సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ యూనివర్సిటీగా మారనుంది. ప్రస్తుతం ఈ కళాశాలలో మూడు బీటెక్ కోర్సులున్నాయి. అసెంబ్లీలో ప్రైవేట్ వర్సిటీల చట్టం-2018కి సవరణ చేసిన తర్వాత ఈ రెండూ అధికారికంగా విశ్వవిద్యాలయాలుగా మారతాయి. రాష్ట్రంలో ఇప్పటివరకు రెండు విడతలుగా 10 ప్రైవేట్ వర్సిటీలు ఏర్పాటయ్యాయి.

# టీవీ రామారావుపై జనసేన
# పార్టీ సస్పెన్షన్ వేటు!

అజయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.కొవ్వూరు నియోజకవర్గంలోని సహకార సొసైటీల నియామకాల్లో అన్యాయం జరిగిందని టి.వి. రామారావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నేతలు ఆందోళన చేశారు. కొవ్వూరు టోల్ గేట్ వద్ద రాస్తారోకో కూడా నిర్వహించారు.కొవ్వూరు నియోజకవర్గంలో 14 సొసైటీలు ఉన్నాయి. వీటిలో మూడు పదవులు తమకు కేటాయించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.వి. రామారావు డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులతో ఆందోళన నిర్వహించారు. అయితే పార్టీ అధిష్టానాన్ని సంప్రదించకుండా టి.వి. రామారావు ఆందోళన చేయడాన్ని పార్టీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది.

పార్టీ విధి విధానాలకు భిన్నంగా టి.వి. రామారావు వ్యాఖ్యలు చేయడం, కార్యక్రమాలను నిర్వహించడం పార్టీ దృష్టికి వచ్చిందని వేములపాటి అజయ్ కుమార్ పేర్కొన్నారు. కూటమి స్ఫూర్తికి విఘాతం కలిగేలా చర్యలు ఉన్నందున పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తక్షణమే తప్పించడం జరిగిందన్నారు. తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రామారావుకు ఆదేశించారు.టి.వి. రామారావు 2009 ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుంచి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఒక కేసు కారణంగా రాజకీయ ఒడిదుడుకులకు గురైన ఆయనకు పార్టీ టికెట్ లభించలేదు. అయినప్పటికీ 2014 ఎన్నికల్లో కె.ఎస్. జవహర్ గెలుపుకు మద్దతుగా ప్రచారం చేశారు.

2019లోనూ తెదేపా అధిష్ఠానం మరోసారి మొండి చేయి చూపించింది. దీంతో అదే సంవత్సరం టి.వి. రామారావు వైకాపాలో చేరారు. కొవ్వూరు నుంచి వైకాపా తరఫున పోటీ చేసిన తానేటి వనితకు మద్దతుగా నిలిచారు. 2023లో వైకాపాకు రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు.

## పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై.. ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో స్ఫూర్తి పొంది, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి లోకేశ్ "మెగా పీటీఎం-2.0" (తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని పవన్ కల్యాణ్ గారు సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. ఒక్క విద్యాశాఖ ద్వారానే ఆ కోటి మొక్కలు నాటి చూపిస్తాం" అని ప్రకటించారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ తెలిపారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటలు, పాటలు, యోగా వంటి వాటిలో కూడా శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో కీలక మని, తల్లిదండ్రుల తర్వాత అంతటి
ఉన్నత స్థానం వారిదేనని కొనియాడారు. పాఠశాలల్లో ఎలాంటి రాజకీయాలకు తావులేదని, విద్యార్థుల భవిష్యత్తే తమకు ముఖ్యమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి

చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని, వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈరోజు హైదరాబాద్‌లో చేనేత జౌళి శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోపే ఆర్డర్లు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే అందిన ఆర్డర్లకు సంబంధించిన వస్త్రాలను వేగంగా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, హైదరాబాద్‌లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని ఏడాదిలోగా యాదాద్రి జిల్లా పోచంపల్లికి శాశ్వతంగా తరలించాలని ఆదేశించారు. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి, 'మహిళా శక్తి' చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో భాగంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 33 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5,691 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారని, వెరిఫికేషన్ పూర్తి కాగానే నిధులు విడుదల చేస్తామని వివరించారు. 'నేతన్నకు చేయూత' పథకం కింద 194 మంది మృతుల కుటుంబాలకు రూ. 9.70 కోట్లు అందించినట్లు ఆమె పేర్కొన్నారు.అనంతరం, 2024 సంవత్సరానికి గాను జాతీయ చేనేత పురస్కారాలకు ఎంపికైన పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ
పవన్‌లను మంత్రి తుమ్మల శాలువాతో సత్కరించారు. తెలంగాణ చేనేతకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడం గర్వకారణమని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

## ఆసుపత్రి నుంచి కేసీఆర్ డిశ్చార్జి

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన నిన్న మరోమారు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో ఆయన హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.అనారోగ్యంతో వారం రోజుల క్రితం ఆయన యశోద ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఈ నెల 5వ తేదీన డిశ్చార్జ్ అయ్యారు. అయితే, ఆ సమయంలో వారం తర్వాత మళ్లీ ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించిన నేపథ్యంలో ఆయన నిన్న ఉదయం ఆసుపత్రికి వెళ్లి జాయిన్ అయ్యారు. ఆసుపత్రిలో అన్ని పరీక్షలు చేయించుకున్న అనంతరం కె. చంద్రశేఖర్ రావు సాయంత్రం డిశ్చార్జ్ అయ్యారు. ఆయన వెంట ఆయన సతీమణి శోభ, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతి రక్షణకు కృషి

- మొదటి పేజి తరువాయి
వివిధ ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఆలయ కమిటీల నిర్వాహకులతో కలిసి అందజేశారు.

## ఏపీ లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డికి
## మరోసారి సిట్ నోటీసులు..

- మొదటి పేజి తరువాయి
విజయసాయికి నోటీసులు జారీ చేసింది సిట్.
లిక్కర్ కేసుకు సంబంధించి ఈ నెల 12న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది సిట్. ఇదిలా ఉండగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18, 2025 తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు విజయసాయిరెడ్డి. ఈ కేసులో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సహా మిగతా నిందితుల వివరాలను సిట్ అధికారులకు వివరించినట్లు తెలిపారు విజయసాయిరెడ్డి. ఇప్పుడు విజయసాయి రెండోసారి విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఈసారి విచారణలో సిట్ అధికారులు విజయసాయిని ఏయే అంశాలపై ప్రశ్నించనున్నారు.. అందుకు విజయసాయిరెడ్డి ఏం సమాధానం ఇస్తారు అన్నది ఆసక్తిగా మారింది. మరి, కూటమి సర్కార్ భావిస్తున్నట్లుగా విజయసాయిరెడ్డి ద్వారా ఈ కేసులో జగన్ ప్రమేయంపై ఆధారాలు బయటికి వస్తాయా లేదా అన్నది వేచి చూడాలి.

## పీ 4 మార్గదర్శులతో త్వరలో
## సీఎం చంద్రబాబు భేటీ

### పీ4 %-% జీరో పావర్టీ
### కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన సీఎం

### మార్గదర్శులను ప్రోత్సహించేందుకు
### చర్యలు చేపట్టాలన్న సీఎం

### పేదల కోసం పెద్దలను
### ఆశ్రయిద్దామన్న సీఎం

పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కీలక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో మార్గదర్శకులతో సమావేశం కానున్నారు. పీ4 %-% జీరో పావర్టీ కార్యక్రమంపై నిన్న తన క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శకులుగా ఉండేందుకు 18,332 మంది ముందుకు వచ్చారు. వీరిలో పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, ఉన్నత వర్గాల వారు ఉన్నారు. వీరి ద్వారా 1,84,134 బంగారు కుటుంబాలకు చేయూత లభిస్తోంది. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడంతో పాటు మార్గదర్శిగా ఉండేవారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు.మార్గదర్శులుగా ఉండేవారిని ప్రోత్సహించడానికి స్వయంగా వారితో చంద్రబాబు సమావేశం కానున్నారు. మార్గదర్శులుగా ఉండే 200 మంది టాప్ ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు, భారీ నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఎంఎన్సీ కంపెనీల ప్రతినిధులు, సెలబ్రిటీలతో సీఎం సమావేశం కానున్నారు. ఈ నెల 18వ తేదీన అమరావతిలో వీరిని విందుకు ఆహ్వానించాలనే అంశంపై ఈ సమీక్షలో చర్చ జరిగింది.
పీ4 లక్ష్యాలను వివరించి మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్న అనేక వర్గాల వారిని ఒక తాటిపైకి తెచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పిఆర్సి ని ప్రకటించాలి


- ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి
- 010 పద్దు కింద ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి..
- కేజీబీవీ ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులర్ చేయాలి..
- హెల్త్ కార్డులు జారీ చేయాలి...
- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య



చౌటుప్పల్.జులై 10. న్యూస్ ఇండియా :తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాద్యాయులకు పిఆర్సిని ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమమును గురువారం చేపట్టారు.

అనంతరం మండల కమిటీ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి గడువు ముగిసి రెండు సంవత్సరాలు అయిందని, ఉద్యోగులకు పిఆర్సి ని ప్రకటించడంలో ఇప్పటికే ఆలస్యమైందని వెంటనే 53/ పిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డి.ఎ లను చెల్లించాలని వారన్నారు.ప్రభుత్వ పాఠశాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రం గాని నియమించాలని, పిఎస్ హెచ్ఎం ల పోస్టుల పదోన్నతులు కల్పించాలన్నారు. విద్యాశాఖలో గల ఖాళీలను భర్తీ చేయటంతోపాటు,డిప్యూటి ఈవో, డైట్ లెక్చరర్స్,జెఎల్స్ లకు పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొసను మమత,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస్,ఎస్. పరమేష్, జి.జగన్,జి వెంకటేష్, సి హెచ్ శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి ప్రత్యేక పూజలో ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి



మీర్పేట్, జులై 10, న్యూస్ ఇండియా: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో గురుపౌర్ణమి సందర్భంగా గురువారం రోజు ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మీర్పేట్ హెచ్.బి కాలనీ డివిజన్,వెంకటేశ్వరనగర్ కాలనీ సాయిబాబా దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పూజానంతరం పరమేశ్వర్ రెడ్డి సద్గురువుల ఆశీస్సులు తీసుకొని, అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంజయ్య, శ్రీనివాస్,ఉదయ్ కిరణ్,సురేషగౌడ్,సురేష్, జెమినీ, కృష్ణ, శ్రీను, ఆకాష్, సునీత, సుబ్బు, శ్రావణగౌడ్, భూపాల్ రెడ్డి, వేణు, కిషోర్, జానీ ఇతర ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి, కార్పొరేటర్ శాంతి



నాచారం, జులై 10,న్యూస్ ఇండియా: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం డివిజన్ లో గురు పౌర్ణమి సందర్భంగా నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌడెల్లి రామకృష్ణ నివాసంలో ఏర్పాటుచేసిన గురు పౌర్ణమి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. , కార్పొరేటర్ శాంతి సైకిల్ శేఖర్, పూజా కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన బట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమానికి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, ప్రముఖులు, భక్తులు, మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయంలో ఘనంగా శాఖాంబరి ఉత్సవాలు.

- శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ చండికా అమ్మవారు..



పాలకుర్తి జులై 10 (న్యూస్ ఇండియా ప్రతినిధి) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ%శీ%లోని శ్రీ చండిక అమ్మవారి దేవాలయంలో పార్వతీదేవి శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం ఆషాడ శుద్ధ పౌర్ణమి శాకాంబరీ దేవి సందర్భంగా సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, శ్రిసుక్త పూజ విధానముగా విశేష అలంకరణ, సుమారు 3క్వింటాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , అర్చకులు, దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నాచారం మహంకాళి దేవాలయం నూతన కమిటీని సన్మానించిన పరమేశ్వర్ రెడ్డి





నాచారం, జూలై 10, న్యూస్ ఇండియా: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని,నాచారం డివిజన్ మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఛైర్మెన్ ధర్మకర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గ నాచారం మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్ లను గురువారం గణంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన వారు దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం పాలక కమిటీకి ఉన్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో అభివృద్ధి పదం లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతూ నాచారం ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న మహంకాళి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల భక్తుల అభీష్టం మేరకు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిటీకి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో గొప్ప పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుతమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆలయ చైర్మన్ గా మెతుకు శ్రీనివాస్ రెడ్డి , ధర్మకర్తలు,నెమలికొండ సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, ఈ కృష్ణ యాదవ్, టీ ఉమ,తేనీరు రాకేష్, నర్సింగరావు, శ్రీమంతు గౌడ్, ఈ.వో. వెంకన్న,నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రెడ్డి,కోఆర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, క్రాంతి కుమార్, లీల , భారతమ్మ, మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లో హైడ్రా ఫోకస్

- మాసబ్ చెరువు, బైరామల్ గూడ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..
- కబ్జాదారులకు ఎమ్మెల్యే అండదండలు..
- రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి



ఎల్బీనగర్/అబ్దుల్లాపూర్మెట్, జూలై 10, న్యూస్ ఇండియా ప్రతినిధి:ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చెరువులపై హైడ్రా ఫోకస్ చేస్తున్నది. అనేక చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయని, ఉన్న నీటి వనరులను కాపాడాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో హైడ్రా కమి షనర్ రంగనాథ్ ఎల్బీనగర్ నియోజకవర్గం లోని చెరువుల కబ్జాలపై దృష్టి సారించారు. ఎల్బీనగర్ లోని బైరామల్ గూడ చెరువు కబ్జాకు సంబంధించి రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ బృందంతో కలిసి బైరామల్ గూడ చెరువు కబ్జా అయిన స్థలాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరలో ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ.. బైరా మల్ గూడ చెరువు కబ్జాపై గతంలో రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తీవ్రంగా స్పందించారని గుర్తు చేశారు. బైరామల్ గూడ చెరువును ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తన అనుచరులు కబ్జా చేయడంతోనే హస్తినాపురం డివిజన్ లోని రెడ్డి కాలనీతో పాటు 150 కాలనీల నుంచి వచ్చే వరద నీరు వివిధ కాలనీల్లోని ఇండ్లకు చేరుతుందని ఆరోపించారు. కాగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభ్యర్థన మేరకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసాబ్ చేరువు, దిలావర్ఖాన్ చెరువు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాలాల కబ్జా వల్లే ముంపు సమస్య తలెత్తుతోందని ఆయన అన్నారు. మాసాబ్ చెరువు నాలాపై ఆక్రమణలను తొలగిస్తామని చెప్పారు. ఇళ్లు నిర్మించుకున్నవారికి నష్టపరిహారం అందజేస్తామని రంగనాథ్ వెల్లడించారు. మాసాబ్ చేరువు పైనుంచి కింద మూసీ వరకు 7.4 కి.మీ. నాలా ఉన్నట్లు గుర్తించినట్లు రంగ నాథ్ తెలిపారు. ఆయన వెంట నాయకులు యాదిరెడ్డి, గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, వంశీధర్ రెడ్డి, బీజేపీ నేత బచ్చిగళ్ల రమేష్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న రాబిన్ సన్ ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారి



కాప్రా సర్కిల్:జులై 10, న్యూస్ ఇండియా : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా డివిజన్ లో ఈసీఐఎల్ క్రాస్ రోడ్ లోని ఆక్సీకేర్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతున్న రాబిన్ సన్ ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల ను కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ చైతన్య రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



న్యూస్ ఇండియా రిపోర్టర్ గొర్రె భరత్ గూడూరు :గూడూరు మండలం లోని బోల్లెపల్లి గ్రామం లొ చల్లా అన్వేష్ రెడ్డి చీర సాయి ప్రకాష్ లు ఏపూరి గ్రామంలో కొండాపురం సుక్కమ్మ ,వాంకుడోత్ రవిచందర్ లు కొద్ది రోజుల క్రితం మృతిచెందగా మృతుల కుటుంబా సభ్యులను పరామర్శించి మనో ధైర్యం చెప్పిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

వీరి వెంట గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు మాజీ ఎంపీపీ సుజాత మోతిలాల్ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న అధికార ప్రతినిధి నరసింహ నాయక్ సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుల బోడ ఎల్లయ్య సీనియర్ నాయకులు వల్లెపు శ్రీనివాస్ వాంకుడోత్ భరత్ నాయక్ కొండాపురం సుధాకర్ మంగ మహేందర్ బి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# దర్జాగా కబ్జా!....:

- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం!:
- నిన్న కూల్చివేత... నేడు పునర్ నిర్మాణం!:
- దుండిగల్ రెవిన్యూ అధికారుల ద్వంద వైఖరి!:
- ప్రభుత్వ భూములు కాపాడేదెవరు?:

**కుత్బుల్లాపూర్ జులై 10(న్యూస్ ఇండియా ప్రతినిధి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్:అది ప్రభుత్వ భూమి అందులో నిర్మాణాలు చేపట్టరాదు అంటూ వారం రోజుల క్రితం దుండిగల్ రెవిన్యూ అధికారులు ఓ అక్రమ నిర్మాణాన్ని కూల్చిన చోటనే నేడు దర్జాగా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు.దుండిగల్ మండలం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ 576 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలం భూ కబ్జాదారుల చేతిలో అన్యాక్రాంతం అవుతుంది.ఇటీవల కొందరు వ్యక్తులు ఈ ప్రాంతంలో 400 గజాలకు పైగా ప్రభుత్వ స్థలం కబ్జా చెసి పిల్లర్ల నిర్మాణం చేపట్టారు. పలు పిర్యాదులు అందుకున్న రెవిన్యూ అధికారులు పాక్షికంగా ఆ నిర్మాణాన్ని కూల్చివేశారు.అధికారుల పర్యవేక్షణ లోపమో,మరేదైనా కారణమో కానీ నేడు నిరాటంకంగా ఆ ప్రాంతంలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

చర్యలు తీసుకుంటారా...వదిలేస్తారా?: ఇది ప్రభుత్వ స్థలం అంటూ కలెక్టర్ పేరుతో సూచిక బోర్డులు వున్న ప్రాంతంలో ఎలాంటి జంకుబొంకు లేకుండా ప్రభుత్వభూములను కబ్జా చేస్తున్నారు.బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో జరుగుతున్న ప్రభుత్వ



భూముల కబ్జాను చూస్తే ప్రభుత్వాలు మారినా కబ్జాలు ఆగడం లేదనే విషయం స్పష్టం అవుతుంది.

రెవిన్యూ సిబ్బంది సహకారం ఉందా?: దుండిగల్ మండలం బౌరంపేట్ లో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాకు రెవిన్యూ సిబ్బంది ఎవరన్నా సహకారం అందిస్తున్నారా అని పలువురు సామజిక కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని ప్రభుత్వ పెద్దలు పేర్కొంటుండగా అధికారుల నిర్లక్ష్యం తో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వభూములు అన్యాక్రాంతం అవుతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా దుండిగల్ మండల ఆర్ఐ, తహసీల్దార్ స్పందించి బౌరంపేట్ లో ప్రభుత్వ భూములు కాపాడాలని కోరుతున్నారు.

## మహాలక్ష్మి రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఎల్బీనగర్, జులై 10, న్యూస్ ఇండియా :** ఎల్బీనగర్ నియోజకవర్గం,నాగోల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి రియల్ ఎస్టేట్ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కెవి రెడ్డి ,అన్య బాలకృష్ణ, భరత్ గౌడ్, నవీన్ చారి, మధు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**చర్లపల్లి,జులై 10, న్యూస్ ఇండియా :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని కాప్రా డివిజన్, సాయి నగర్ లోని, సాయి బాబా ఆలయం, చర్లపల్లి డివిజన్ లోని సాయి నగర్ సాయిబాబా ఆలయం,వాసవి శివ నగర్ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సాయి బాబా దీవెనలు పొందిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.

## ప్రజల అందరికీ గురుపౌర్ణిమ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బండారి,పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి బిఆర్ఎస్ నాయకులు బన్నాల



**చిలుక నగర్, జులై 10, న్యూస్ ఇండియా:** ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్, ఉప్పల్ డివిజన్ పరిధిలోని ధర్మపురి కాలనీ, సరస్వతి నగర్ కాలనీ, సాయి బాబా దేవాలయం లో గురు పూర్ణిమ సందర్బంగా జరిగిన ప్రత్యేక పూజలో అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్
బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు, కాలనీవాసులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

### ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు బోయ రాములు

**చౌటుప్పల్.జులై 10. న్యూస్ ఇండియా:** అడక్వసిని రద్దుచేసి ఎస్ టి, ఎస్ సి, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు బోయరాములు అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో జీవో నెంబర్ 2 లో ఉన్న అడక్వసి వల్ల అనేక మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ రాక అన్యాయం జరుగుతుందన్నారు. కావున జీవో నెంబర్ 2 లో ఉన్నటువంటి అడక్వసీ అనే పదాన్ని తొలగించి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్లో న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .అలాగే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు ఇన్ సర్వీసులో హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జి.ఓ. 342 పూర్తి స్థాయిలో అమలు



చేయుటకు అడ్డంకీగా ఉన్న 26559 మెమో ను రద్దు చేసి ఎస్సీ,
ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు అవకాశం కల్పించాలని భోయ రాములు రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు.

## 100 శాతం సబ్సిడీతో జొన్నలు పంపిణీ.



**దేవనకొండ జూలై 10 న్యూస్ ఇండియా ప్రతినిధి:** మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు 100% సబ్సిడీతో రైతులకు వ్యవసాయ అధికారి ఉషారాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిడిపి నేతలు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్ , మలకన్న హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులు ఉపయోగించుకొని మంచి దిగుబడి సాధించి ఆదాయం పెంచుకోవాలని కోరారు. పంటల విషయంలో వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రంగన్న, అబ్దుల్ సలాం, మల్లికార్జున, కళావతి, టిడిపి నాయకులు వెలమకూరు సర్పంచ్ భాస్కర్, ఉపసర్పంచ్ సుభాన్ , రామలింగడు, డీలర్ రంగడు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మంజూరు చేయాలనీ మేయర్ కు వినతి..

**ఎల్బీనగర్, జులై 10, న్యూస్ ఇండియా ప్రతినిధి:**హస్తినాపురం డివిజన్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు గాను నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేయాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ కోరారు. జిహెచ్ఎంసి కార్యాలయంలో గురువారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు ఇందిరా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయల భోజన, టిఫిన్ పథకం టీకేఆర్ చౌరస్తా వద్ద మరియు హస్తినాపురం సెంట్రల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులను కోరడం జరిగింది దానికి అధికారులు సానుకూలంగా స్పందించినట్టు ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలపడం జరిగింది. అదే విధంగా హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, గణేష్ నగర్, శ్రీ రమణ కాలనీ, అగ్రికల్చర్ కాలనీ,




విశ్వేశ్వరయ్య కాలనీలో రోడ్లకు సంబంధించి నాలుగు కోట్ల నిధులు మంజూరు చేయాలని దానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు హస్తినాపురం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు సుమారు 50కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయడమే కాకుండా పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు.

## గురువుల మహత్యాన్ని గుర్తు చేసుకునే పవిత్ర దినం గురుపౌర్ణిమి- కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతపూర్,జులై 10,న్యూస్ ఇండియా:** ఉప్పల్ నియోజకవర్గం, రామంతపూర్ డివిజన్‌లో గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక సాయిబాబా దేవాలయలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని స్వయంగా పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గురుపౌర్ణిమ అనేది గురువుల మహత్యాన్ని గుర్తు చేసుకునే పవిత్ర దినంగా, జీవితాన్ని మార్గదర్శకంగా నడిపించే గురువుల ఆప్యాయత, ఆధ్యాత్మికతను మనం ఈ రోజు ద్వారా స్మరించుకోవాలి" అని పేర్కొన్నారు.

అంతేకాకుండా, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక హారతులలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానికులు
పి.వెంకన్న, లక్ష్మణ్ ,శివ కిట్టు ,గణేష్, మహేష్ ,ప్రసాద్ నరేష్, భక్తులు, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి రోజు పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంచడం శుభదాయకము- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల



**ఉప్పల్, జులై 10, న్యూస్ ఇండియా :** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో గురుపౌర్ణమి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వాసవి మిత్ర మండలి సహకారంతో వంపుగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గురు పౌర్ణమి రోజు పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంచడం శుభదాయకమని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటున్నానని, వాసవి మిత్రమండలి సభ్యులను, పడమటి మల్లారెడ్డి గార్లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో వాసవి మిత్ర మండలి సభ్యులు పెద్ది నాగరాజు, రెబెల్లి శ్రీనివాస్, రామిని తిరుమలేష్, గంప కృష్ణ, వై వి యు నాగేశ్వర్ రావ్, బాచెల్లి నవీన్, చంద్రగిరి తారకేశ్వర్, తండే శివ, సముద్రాల హరినాథ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్లపల్లి మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి, కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,మాజీ కౌన్సిలర్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజి రెడ్డి, పెద్ది నాగరాజు,ఉమేడ్చల్ మల్కాజ్గిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, డైరెక్టర్ పూర్ణ యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు జ్యోతి, లక్ష్మీ, నాయకులు పి పవన్ కుమార్, జి సత్యనారాయణ, వినోద్ ,నరేందర్ గౌడ్ ,శ్రీధర్ రెడ్డి, తన్నీరు శ్రీహరి,నాగరాజు, రాకేష్ యాదవ్, మురళి, ఆరీఫ్, ఇమ్రాన్, షాబుద్దీన్ ,సంతోష్ చారి,ఆకుల సంతోష్, మనోజ్, అభి, రాజన్, రాజు, నాగరాజు యాదవ్ మరియు వంపుగూడ గ్రామ పెద్దలు లక్ష్మణ్ యాదవ్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,హరీష్ యాదవ్ ధర్మేందర్ రెడ్డి. మరియు పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎం వసంత, పద్మావతి, ఉమా, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పిక్‌టాక్ : నిజమైన అందాల నిధిని చూడండి



సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. పేరుకు తగ్గట్లుగానే అందాల నిధి ఈ అమ్మడు అనిపించే విధంగా చాలా అందంగా ఉంటుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోల కారణంగా ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 30 మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు ఇండస్ట్రీలో మాత్రం పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఈ అమ్మడు సక్సెస్ దక్కించుకున్నాడు. ఆ తర్వాత వరుస సినిమాలు వస్తాయని ఆశించినా కూడా అదృష్టం ఈ అమ్మడికి కలిసి రాలేదు. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో కెరీర్ బిగ్గెస్ట్ ప్రాజెక్టులు ఉన్నాయి. వచ్చే నెలలో ఈ అమ్మడు నటించిన హరి హర వీరమల్లు సినిమా విడుదల కాబోతుంది. పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన ఈ సినిమాకు క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏ ఎం రత్నం ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాపై చాలా అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్ పాత్రకు మంచి స్పందన వస్తుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. అంతే కాకుండా ఈ అమ్మడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాసాబ్ సినిమాలో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమా కూడా ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ ఏడాదిలో ఈ అమ్మడికి అతి పెద్ద రిలీజ్‌లు ఉన్నాయి.

ఈ రెండు సినిమాలతో టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా నిధి అగర్వాల్ మారడం ఖాయం అనే నమ్మకంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. ఆ ఫోటోలు ఈమె స్థాయిని మరింత పెంచుతున్నాయి. తాజాగా అందమైన తన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మరోసారి నిధి అగర్వాల్ వైరల్ అవుతోంది. నిజంగా అందాల నిధి ఈ అమ్మడు అంటూ ప్రతి ఒక్కరూ కితాబిచ్చే విధంగా ఈ అమ్మడి ఫోటోలు ఉన్నాయి అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఇంతటి అందాల నిధికి ఎందుకు ఇన్నాళ్లు సరైన బ్రేక్ పడలేదు అంటూ కొందరు కామెంట్ చేస్తూ ఉంటే, మరికొందరు మాత్రం ఈ ఏడాది ఈమెకు టర్న్ కావడం ఖాయం అంటున్నారు. ఇండస్ట్రీలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు, వీడియోలు చర్చనీయాంశం అవుతూ ఉంటాయి. అందాల నిధి అగర్వాల్‌కి ఇకపై గుడ్ టైం షురూ అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. ఎన్నో విధాలుగా అందాల నిధికి స్టార్ హీరోయిన్ అయ్యేందుకు అర్హతలు ఉన్నాయి. కానీ అదృష్టం మాత్రం ఈమెకు కలిసి రాలేదు. అయినా కూడా ఈ అమ్మడు ఇండస్ట్రీలో తన ప్రయత్నాలు చేస్తూ వస్తుంది. ముందు ముందు అయినా ఈ అమ్మడు ఇండస్ట్రీలో ముఖ్యంగా టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా చూడాలి.

## బ్లాక్ డ్రెస్‌లో షామా సికిందర్ టైమ్‌లెస్ త్రోబ్యాక్



# నేచురల్ స్టార్ డబుల్ హ్యాట్రిక్!



మాస్ హిట్ - దసరా- నుంచి నాని సక్సస్ కి తిరుగులేదు. - దసరా- నానికి భారీ మాస్ హిట్ గా నిలిచింది. అప్పటివరకూ క్లాస్ హీరోగా కనిపించిన నాని - దసరా- తో మాస్ లో ఫాలోయింగ్ మొదలైంది. మాస్ పాత్రలకు పర్ఫెక్ట్ గా సూటవుతాడని దసరా ప్రూవ్ చేసింది. అప్పటికే క్లాస్ ఇమేజ్ ఉన్న నానిపై మాస్ కి కనెక్ట్ అవుతాడా? లేదా? అన్న సదేహం ఉండేది కానీ ఆ హిట్ తో అన్ని పటాపంచల్ అయ్యాయి.

అటుపై - హాయ్ నాన్న- తో తనమార్క్ క్లాసిక్ హిట్ అందుకున్నాడు. అనంతరం - సరిపోదా శనివారం- అంటూ క్లాస్ అండ్ మాస్ ఆడియన్స్ ని అలరించాడు. ఇలా నాని కెరీర్ లో మూడు విజయాలు నమోద య్యాయి. ఆ హ్యాట్రిక్ విజయాన్ని కంటున్యూ చేస్తూ - హిట్ -3- తో మరో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. సైకో లను డీల్ చేసే పోలీస్ ఆఫీసర్ పాత్రలో మరోసారి మాస్ కోణంలో పీక్స్ చూపించాడు. ఈ సినిమా బాక్సా ఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించింది.

దీంతో నాని కెరీర్ లో వరుసగా నాలుగు విజయాలు నమోదయ్యాయి. నానికి ఇలాంటి సక్సస్ లు కొత్తేం కాదు. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి వరుస విజయాలు సాధించాడు. కానీ డబుల్ హ్యాట్రిక్ మాత్రం మిస్ అయ్యాడు. మళ్లీ ఇప్పుడా ఛాన్స్ ఉంది. మరో రెండు సినిమాలు హిట్ కొడితే డబుల్ హ్యాట్రిక్ నమోదైనట్లే. అందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతం %-%దసరా%-% దర్శకుడితో నే %-%ప్యారడైజ్%-% సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రంపై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అసలే సక్సస్ ఫుల్ కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి మ్యాజిక్ చేస్తారు? అన్న అంచనాలున్నాయి. ఈ సినిమా అనంతరం నాని లైనప్ లో స్టార్ డైరెక్టర్లే ఉన్నా రు. ఇప్పటికే శేఖర్ కమ్ములా పేరు వినిపిస్తుంది. అలాగే త్రివిక్రమ్, రాజమౌళి కూడా సినిమా చేసే అవకాశా లున్నాయి. వాళ్లే బరిలోకి దిగితే నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ లాంఛనమే.

## ఆంచల్ ముంజాల్ గోల్డెన్ బీచ్‌సైడ్ షూట్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వెలుగులు నింపింది

